ప్రతిపక్షం

www.prathipaksham.in

గురువారం 16.10.2025 | Published from: Hyderabad | సంపుటి: 18 సంచిక: 206 పేజీలు:12 వెల రూ. 5/-

@prathipaksham | prathipaksham tv telugu



2030 కామన్‌వెల్త్ గేమ్స్ భారత్‌లో 12

తెలంగాణ ఆల్ టైం రికార్డ్

వరి సాగులో మనమే ఫస్ట్

148.03 లక్షల టన్నుల ధాన్యం



- ఈ ఘనత అంతా రాష్ట్ర ప్రభుత్వానిదే
- రైతుల పట్ల మేలైన విధానాలతో సాధ్యం
- దిగుబడిలోనే కాదు కొనుగోలులోనూ రికార్డే
- 23 వేల కోట్ల భారీ నిధులతో ధాన్యం సేకరణ
- కొనుగోలు చేసిన 48 గంటలలో చెల్లింపులు
- రైతులకు అసౌకర్యం కలుగకుండా చర్యలు
- అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలి
- కలెక్టర్లతో మంత్రులు ఉత్తమ్, తుమ్మల వీడియో కాన్ఫరెన్స్

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్15 : ధాన్యం దిగుబడిలో తెలంగాణా ఆల్ టైం రికార్డ్ సృష్టించిందని నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. యావత్ భారతదేశంలోని 29 రాష్ట్రాలలోనూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ ఇంతటి దిగుబడి రాలేదని అన్నారు. వ్యవసాయం పట్ల రైతాంగం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతోటే ఇంతటి ఉత్పత్తి సాధ్యపడిందని చెప్పారు. వానాకాలం ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ మీద బుధవారం ఉదయం ఆయన అంబేడ్కర్ సచివాలయం నుండి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వ్యవసాయ శాఖా కార్యదర్శి సురేంద్ర మోహన్, రవాణాశాఖా కమిషనర్ రఘునందన్ రావు, పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సునిశిత అంశమని, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎక్కడా అసౌకర్యం కలుగకుండా చూడాలని సూచించారు.148.03 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడితో వ్యవసాయ చరిత్రలోనే రికార్డ్ నమోదు చేసుకోవడమే కాకుండా 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్ల లక్ష్యం కూడా

..:: మిగతా 2లో



విప్లవ ఘన చరితకు తెర

ఆయుధం వదిలిన 'మల్లోజుల'

మల్లోజుల వంటి పెద్ద నాయకుడు ప్రధాన స్రవంతిలోకి రావడం చారిత్రాత్మక ఘట్టమని సీఎం ఫడ్నవీస్ పేర్కొన్నారు. ఇది ఆయా ప్రాంతాలలో శాంతి స్థాపనకు దోహదం చేస్తుందన్నారు. లొంగిన మావోయిస్టులకుభారత రాజ్యాంగ ప్రతులను అందించి, అభినందించారు. 'ఇలాంటి లొంగుబాటులు ఆయా ప్రాంతాల అభివృద్ధికి దారితీస్తాయి. మిగిలిన మావోయిస్టులు కూడా ఇదే దారిని అనుసరించాలని' పిలుపునిచ్చారు. మల్లోజుల వేణుగోపాల్ ఉద్యమంలో కీలక వ్యూహకర్తగా పని చేశారు. ఆయన మీద పలు రాష్ట్రాలలో అనేక కేసులు నమోదయ్యాయి.

- సీఎం ఫడ్నవీస్ చేతికి తుపాకీ అందజేత
- 61 మంది మావోయిస్టులు లొంగుబాటు
- కొద్ది నెలలుగా ప్రభుత్వంతో వేణు చర్చలు
- సీఎం ఫడ్నవీస్ ఎదుటనే లొంగిపోతానని షరతు
- దండకారణ్యంలో సంచలనం రేపిన ఘటన
- ఇది తమ విజయమంటున్న పోలీసులు
- ఇలాంటి ఘటనలు శాంతికి దోహదపడతాయి
- ఆయా ప్రాంతాల అభివృద్ధికి దారి తీస్తుంది
- మిగిలినవారు కూడా ఇదే దారిని అనుసరించాలి
- ప్రత్యేక కార్యక్రమంలో మహారాష్ట్ర సీఎం పిలుపు

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో, కరీంనగర్ బ్యూరో

గడ్చిరోలి (మహారాష్ట్ర), అక్టోబర్ 15 : మావోయిస్టులపై పోరాటంలో మహారాష్ట్ర గడ్చిరోలి పోలీసులు భారీ విజయం సాధించారు. ఎలాంటి రక్తపాతం లేకుండా, ఒకేసారి 61 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. ప్రభుత్వంతో శాంతి చర్చలు జరిపి జన జీవన స్రవంతిలోకి రావాల్సిన మల్లోజుల కోరిక నెరవేరింది. మావోయిస్టు అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ రావు గడ్చిరోలి పోలీసుల వద్దకు స్వయంగా వెళ్లి లొంగుబాటు విషయం చెప్పారు. మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలోనే తాను లొంగిపోతానని, అప్పుడే తన లొంగుబాటు ప్రకటన చేయాలని షరతు విధించారు. మల్లోజుల తీసుకున్న నిర్ణయాన్ని సీఎం స్వాగతించారు. దీంతో వేణు సాయుధ మార్గాన్ని విడిచిపెడుతున్నానంటూ ఫడ్నవీస్ చేతికి తన తుపాకీ అందించారు. తరువాత మిగతావారంతా తమ ఆయుధాలను ప్రభుత్వానికి సమర్పించారు. గడ్చిరోలి పోలీస్ ప్రధాన కార్యాలయంలో లొంగుబాటు కార్యక్రమం జరిగింది. గడ్చిరోలి చరిత్రలోనే

..:: మిగతా 2లో



నక్సలిజానికి కాలం చెల్లిపోయింది

ఇక ఛత్తీస్ గఢ్ లో మావోయిస్టు ప్రభావిత జిల్లాలు మూడు మాత్రమే ఉన్నాయని కేంద్రం వెల్లడించింది. బీజాపూర్, సుక్మా, నారాయణ్‌పూర్ జిల్లాలలో మాత్రమే తీవ్రవాదం ఉందని హోంశాఖ పేర్కొంది.

11



భారత 'రాయితీలు' కొంప ముంచుతున్నాయి

భారతదేశాన్ని కట్టడి చేయాలంటూ పొరుగు దేశం చైనా ప్రపంచ వాణిజ్య సంస్థకు మొరపెట్టుకుంది. భారతదేశంలో ఎలక్ట్రానిక్ వెహికల్స్, ఇంకా బ్యాటరీ ఉత్పత్తులపై ఆ దేశ ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీలు తమ కొంప ముంచుతున్నాయని ఫిర్యాదు చేసింది.

11



హిందీ నిషేధానికి తమిళనాడు అడుగులు

త్రిభాషా సూత్రంపై కేంద్రం, తమిళనాడు ప్రభుత్వం మధ్య విభేదాలు నెలకొన్న నేపథ్యంలో విద్యా విధానాన్ని మార్చిన సీఎం స్టాలిన్ తాజాగా రాష్ట్రంలో హిందీ భాషకు వ్యతిరేకంగా కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

11



సామాజిక తెలంగాణ మా విధానం

- 25 నుంచి 'జాగృతి జనం బాట' యాత్ర
- ప్రజల వాయిస్ తెలుసుకునే ప్రయత్నం
- కేసీఆర్ ఫొటో లేకుండా జనంలోకి
- కేసీఆర్ ను అగౌరవపరిచే ఉద్దేశం లేదు
- పోస్టర్ ఆవిష్కరణలో కల్వకుంట్ల కవిత

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 15: సామాజిక తెలంగాణ నినాదం కాదని, అది తమ విధానమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టతనిచ్చారు. ఈ నెల 25 నుంచి జాగృతి ఆధ్వర్యంలో జనం బాట కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని వారిచ్చే సలహాలు, సూచనల ఆధారంగా తదుపరి కార్యాచరణ ఉంటుందన్నారు. బుధవారం ఆమె బంజారాహిల్స్ జాగృతి కార్యాలయంలో

..:: మిగతా 2లో

సంపన్నులు ఉత్తరాదివారే

- 2025 ఫోర్బ్స్ జాబితా విడుదల
- టాప్ టులో ముకేశ్ అంబానీ, గౌతమ్ అదానీ
- దక్షిణ భారతం ఉన్నది చాలా తక్కు మందే
- ఆరుగురు తెలుగువారికి జాబితాలో చోటు

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో

ముంబై, అక్టోబరు 15: భారత దేశంలో 2025 సంవత్సరానికి సంపన్నుల జాబితా విడుదలైంది. ఏటా ఫోర్బ్స్ సంస్థ ఈ జాబితాను ప్రకటిస్తుంది. గత కొన్నేళ్లుగా ఈ జాబితాలో ఇద్దరు టాప్ టులో ఉంటున్నారు. ఇక టాప్ టెన్ లో ఉత్తర భారతీయుల ఆధిపత్యం కొనసాగుతోంది. ముకేశ్ అంబానీ, గౌతమ్ అదానీ వంటి ప్రముఖులు అగ్రస్థానాలలోనే ఉన్నారు. ఇంధన,

..:: మిగతా 2లో



ముకేశ్ అంబానీ



గౌతమ్ అదానీ



దివిస్ మురళి



'జూబ్లీహిల్స్' ఉప ఎన్నిక సవాల్

- రెండు విధానాల మధ్య యుద్ధం
- తీరని హామీలకు ఇది గుణపాఠం
- అభివృద్ధి పాలనకు కూడా ఇది ఓటు
- ఆడబిడ్డ గెలుపునకు కృషి చేస్తాం
- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 15: జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఏ ఇద్దరు వ్యక్తుల మధ్య పోటీ కాదని, ఇది రెండు విధాల పాలనల మధ్య జరిగే నిర్దిష్టమైన యుద్ధం అని

..:: మిగతా 2లో

బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదు: కేటీఆర్

..:: 3లో

రసవత్తరంగా మారిన ఉప ఎన్నిక

- అన్ని పార్టీలకు ఇది ప్రతిష్టాత్మకమే
- నామినేషన్ దాఖలు చేసిన మాగంటి సునీత
- 18న నవీన్ యాదవ్ నామినేషన్
- బీజేపీ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 15: జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలు రసవత్తరంగా సాగుతున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఇప్పటికే తమ పార్టీ అభ్యర్థులను ప్రకటించాయి. తాజాగా బీజేపీ కూడా అభ్యర్థిని ఖరారు చేసింది. ఈ ఎన్నికలను అన్ని పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. ముఖ్యంగా అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ కు జీవన్మరణ సమస్యగా మారింది. ఈ నేపథ్యంలోనే జూబ్లీహిల్స్ఎమ్మెల్యే స్థానాన్ని ఎలాగైనా నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్భావిస్తుండగా, ఆ స్థానంలో తమ అభ్యర్థిని ఎలాగైనా గెలిపించుకోవాలని అధికార కాంగ్రెస్ పార్టీ ఎత్తులకు పైఎత్తులు వేస్తోంది. అభ్యర్థిని ఎంపిక చేసే విషయంలో చివరి వరకు ఆచితూచి అడుగులు వేసిన కాంగ్రెస్ స్థానికంగా ఉంటున్న యువ నేతను ఎంపిక చేసింది. నవీన్ యాదవ్ కొన్నేండ్లుగా నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తుండడం, యువతలో మంచి క్రేజ్ కూడా ఉండడంతో ఆయన ప్రచారంలో దూసుకువెళ్తున్నారు. ఉప ఎన్నికలలో గెలిచి సత్తా చాటేందుకు మంత్రులంతా రంగంలోకి దిగారు. ముఖ్యంగా జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ నిత్యం నియోజకవర్గ ముఖ్యనేతలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. వార్డు సభలలో పాల్గొని ఓటర్లను ఆకర్షిస్తున్నారు. తమ స్థానాన్ని పదిలపరుచుకునేందుకు బీఆర్ఎస్ పార్టీ నేతలు రంగంలోకి దిగారు. గోపినాథ్ సతీమణిని గెలుపు కోసం కేటీఆర్ తో పాటు ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ప్రచారంలో అధికార, ప్రధాన ప్రతిపక్షపార్టీలు దూసుకువెళ్తున్నాయి. బీజేపీ ఎట్టకేలకు తమ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డిని ప్రకటించింది. ఆ స్థానంలో ఎలాగైనా తమ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాలని ఉవ్విళ్లూరుతోంది.









అమెరికాలో 'భారత' విదేశాంగ నిపుణుడి అరెస్ట్

అమెరికాలో భారత సంతతికి చెందిన విదేశాంగ విధాన నిపుణుడు యాష్లీ జె టెల్లిస్ అరెస్ట్ అయ్యారు. అక్కడ జాతీయ భద్రతకు సంబంధించిన పత్రాల కేసులో ఆయనను అదుపులోకి తీసుకున్నారు.

11